క్లుప్తంగా

ముగిసిన నాగప్రతిష్ఠ ఉత్సవాలు

కోవెలకుంట్ల: పట్టణంలో నూతనంగా నిర్మించిన నాగులకట్ట వద్ద మూడు రోజులపాటు సాగిన నాగ ప్రతిష్ఠ మహోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు ప్రాత:కాల పూజ, యంత్ర, విగ్రహ, ప్రాణ క్ష్యాజ్వాల, కూష్మాండబలి, పూర్ణాహుతి, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబులరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, కోవెలకుంట్ల రైతు సంఘం నాయకుడు కానాల రవీంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, అమడాల సర్పంచ్ బాల మద్దిలేటి, సీనియర్‌నాయకుడు అమడాల శంకరయ్య తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన చేశారు.

ఈ–క్రాప్ నమోదు పరిశీలన



పంట నమోదు చేస్తున్న దృశ్యం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని కమ్మువారిపల్లె, పెద్దవెంతుర్ల గ్రామాల్లో జరుగుతున్న ఈ–క్రాప్ నమోదును శనివారం కోవెలకుంట్ల ఉద్యానశాఖాధికారిణి ధరణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులందరూ ఈ–క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని సూచించారు.పంట నష్టం పరిహారం, పంటల బీమా తోపాటు సున్నావడ్డీతో పంట రుణాలు, సబ్సిడీ విత్తనాలు తదితర పథకాలు పొందాలంటే ఈ–క్రాప్ నమోదు తప్పనిసరి అన్నారు.

24న మండల మీట్

కొలిమిగుండ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారపాకుల నాగవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై సమీక్ష జరుగుతుందన్నారు. వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికలతో సమావేశానికి తప్పక హాజరు కావాలని సూచించారు. అదేవిధంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

వైఎస్సార్ బీమా సొమ్ము అందజేత



బాధితమహిళలకు నగదును అందజేస్తున్న బండి బ్రహ్మానందరెడ్డి, సచివాయల సిబ్బంది

బనగానపల్లెరూరల్ : మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన రమణ (50) ఆరునెలల క్రితం మృతి చెందాడు. ఈ మేరకు మంజూరైన వైఎస్సార్ మంజూరైన వైఎస్సార్ బీమా సొమ్ము రూ. లక్షను శనివారం బాధిత కుటుంబానికి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బండిబ్రహ్మానందరెడ్డి అందజేశారు. వైఎస్సార్ బీమా పథకం పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, వైఎస్సార్‌సీపీ నాయకులు శివప్రసాదరెడ్డి, యామ సుధాకర్‌రెడ్డి, చంద్రకళాధర్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



బాధిత చిన్నారుల సంరక్షణకు నగదు అందజేస్తున్న డాక్టర్ శ్రీధర్, డాక్టర్ దీపిక దంపతులు

డోన్ : పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారి సర్వీసు రోడ్డుపై ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందిన చాకలి గిరి కుటుంబానికి శనివారం స్థానిక కేవీఎస్ ఆసుపత్రి అధినేత డాక్టర్ శ్రీధర్, డాక్టర్ దీపిక దంపతులు తమవంతుగా రూ.15వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ ప్రమాదంలో చాకలి గిరి చనిపోగా, అతని భార్య శిరీష కర్నూలు ఆసుపత్రిలో కోమాలో ఉండటంతో వారి పిల్లలు అనాథలుగా మారారు. ఈ నేపథ్యంలో పిల్లల సంరక్షణకు ద్రోణాచలం సేవా సమితి చేపట్టిన విరాళాల సేకరణకు మంచి స్పందన లభిస్తోంది. సేకరించిన మొత్తాన్ని పిల్లల పేరుపై బ్యాంకులో డిపాజిట్ చేస్తామని సేవాసమితి సభ్యులు తెలిపారు. పిల్లల భవిష్యత్‌కు ప్రతిఒక్కరూ తమవంతు సాయం చేయాలని సభ్యులు కోరారు.

వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థుల విజయం



బేతంచెర్ల పట్టణంలో ర్యాలీగా వస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



ఎం పేండేకల్లులో గెలుపొందిన వేణుగోపాల్ రెడ్డికి డిక్లరేషన్ అందజేస్తున్న ఆర్వో



రహిమానుపురంలో గెలుపొందిన బీ ప్రసాద్



అలేబాదుతండాలో గెలుపొందిన లక్ష్మీదేవి బాయి

బేతంచెర్ల: మండల పరిధిలోని ఎం. పేండేకల్లు 10 వార్డు, రహిమానుపురం గ్రామంలో 6వ వార్డు స్థానానికి శనివారం జరిగిన ఎన్నికల్లో రెండు స్థానాలను వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఎన్నికల పోలింగ్‌లో ఎం. పేండేకల్లు గ్రామంలో 195 ఓట్లకు గాను 166 ఓట్లు పోలయ్యాయి. వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడైన మిట్ట వేణుగోపాల్ రెడ్డికి 104, టీడీపీ మద్దతు అభ్యర్థి పల్లె శివ కుమార్ రెడ్డి 60 ఓట్లు వచ్చాయి. ,రెండు ఓట్లు చెల్లలేదు. 44 ఓట్ల మెజార్టీతో మిట్ట వేణుగోపాల్ రెడ్డి గెలుపొందినట్లు ఆర్వో డిక్లరేషన్ అందజేశారు. అలాగే రహిమానుపురం గ్రామంలో 122 ఓట్లకు గాను 100 ఓట్లు పోలయ్యాయి, వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడైన బీ ప్రసాద్‌కు 78 ఓట్లు, టీడీపీ అభ్యర్థి మద్దిలేటికి 20 ఓట్లు రాగా రెండు ఓట్లు చెల్లలేదు. దీంతో 58 ఓట్ల మెజార్టీతో ప్రసాద్ గెలుపొందినట్లు ఆర్వో వెల్లడించారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు

సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికే జై కొట్టి 75 శాతం ఓటర్లు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమి సభ్యులు మూర్తుజావలి అన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులు విజయం సాధించడంతో పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు, బాణా సంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. బేతంచెర్లలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి పాత బస్టాండు వరకు గెలుపొందిన వార్డు సభ్యులు మిట్ట వేణుగోపాల్ రెడ్డి, బీ. ప్రసాద్ తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, బాబుల్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, బీర వోలు నాగేశ్వర్ రెడ్డి, మురళీకృష్ణ, నాగరాజు, ఎద్దులన్న, పరమేష్, మురళీధర్ రెడ్డి, ఖాజా, తిరుమలేశ్వర్ రెడ్డి, బుగ్గన కుమార్‌రెడ్డి, ఇబ్రహీమ్, మద్దిలేటి స్వామి చైర్మన్ రామ చంద్రుడు, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అలేబాదుతండాలో వైఎస్సార్‌సీపీ మద్దతురాలి విజయం

ప్యాపిలి: మండల పరిధిలోని రెండు వార్డు స్థానాలకు శనివారం జరిగిన ఉప ఎన్నికల్లో అలేబాదుతండా నుంచి వార్డు మెంబర్‌గా వైఎస్సార్ సీపీ మద్దతురాలు లక్ష్మీదేవి బాయి విజయం సాధించారు. మొత్తం 70 మంది ఓటర్లకు గాను 66 ఓట్లు పోలయ్యాయి. వైఎస్సార్‌సీపీ మద్దతురాలు లక్ష్మీదేవిబాయికి 48 ఓట్లు, టీడీపీ మద్దతురాలు సక్రిబాయికి 18 ఓట్లు పోలయ్యాయి. 30 ఓట్ల మెజారిటీతో లక్ష్మీదేవి బాయి ఘన విజయం సాధించారు. ప్యాపిలి రెండో వార్డు స్థానానికి జరిగిన ఎన్నికల్లో టీడీపీ మద్దతురాలు హారతి స్వల్ప మెజార్టీ19 ఓట్లతో విజయం సాధించారు.

బెలుం వార్డు స్థానం వైఎస్సార్‌సీపీ కైవసం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని బెలుం గ్రామ పంచాయితీలోని నాల్గవ వార్డు స్థానానికి శనివారం జరిగిన ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి కొండా మహేశ్వరి... టీడీపీ మద్దతు అభ్యర్థి రాములమ్మపై 19 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. వార్డులో మొత్తం 243 మంది ఓటర్లు ఉన్నారు. 199 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 81.89 శాతం పోలింగ్ నమోదైంది. మహేశ్వరికి 105 ఓట్లు, రాములమ్మకు 86 ఓట్లు వచ్చాయి. 06 ఓట్లు చెల్లినివి కాగా రెండు ఓట్లు నోటాకు పడ్డాయి. మహేశ్వరికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్రిష్ణమూర్తి ధ్రువీకరణ పత్రం అందజేశారు. వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి విజయం సాధించడంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

సంజామల: మండల పరిధిలోని ఆకుమల్ల పదవ వార్డు స్థానానికి జరిగిన ఉపఎన్నికలో టీడీపీ మద్దతు అభ్యర్థి లత స్వల్ప మెజార్టీతో గట్టెక్కింది. అయిదు ఓట్లతో గెలుపొందారు.



మహేశ్వరికి ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్రిష్ణమూర్తి

రంగస్వామికి ప్రత్యేక పూజలు



గుర్రంపై కలశాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

ప్యాపిలి: పట్టణ సమీపంలోని అటవీ ప్రాంతంలో వెలసిన రంగస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మఖ కార్తెలో మొదటి శనవారం రంగస్వామికి పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ మేరకు పట్టణంలోని దొరగారి ఇంటి నుంచి గుర్రంపై కలశాన్ని ఉంచి ఊరేగింపుగా రంగస్వామి ఆలయానికి చేరుకున్నారు. కొండ ప్రాంతంలో ఉన్న రంగస్వామి ఆలయంలో అర్ధరాత్రి 1 గంట వరకు పూజలు నిర్వహించి స్వామికి నైవేద్యం సమర్పించి వస్తారు. తిరిగి సోమవారం ఉదయం రంగస్వామి కొండకు వెళ్లి మరోమారు అక్కడ పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ విధంగా చేయడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని గ్రామ పెద్దలు తెలిపారు.

ఈయూ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు

డోన్ టౌన్ : ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధక్షుడు పలిశెట్టి దామోదర్‌ను ఆ యూనియన్ డోన్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. హిందూపురంలో నిర్వహించే జిల్లా కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు విజయవాడ నుంచి రైలులో వెళ్తున్న దామోదర్‌ను శనివారం డోన్ రైల్వే స్టేషన్‌లో డోన్ డిపో ఈయూ కార్యదర్శి, నాయకులు ఐవీఆర్ రెడ్డి, దాసు,చాంద్‌బాషా,టీవీఆర్ రెడ్డి, నల్లప్ప, రాముడు, నాగేంద్ర, నవీన్, రంగస్వామి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

శ్రీ మద్దిలేటి నరసింహ స్వామికి శ్రావణమాస పూజలు



ఆలయాభివృద్ధికి విరాళం అందజేస్తున్న దాతలు

బేతంచెర్ల : మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం శివారులో వెలసిన శ్రీలక్ష్మీ గణమద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో నిజ శ్రావణ మాసం మొదటి శనివారం పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు వేకువజాము నుండే ఆలయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు చేసి స్వామి, అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన, వరపూజ, ఆకుపూజ నిర్వహించారు. భక్తుల నుంచి వివిధ సేవల ద్వారా రూ.5,61,064 ఆదాయం వచ్చినట్లు ఈఓ పాండు రంగారెడ్డి, చైర్మన్ రామచంద్రుడు తెలిపారు. అదేవిధంగా నంద్యాల జిల్లా వెలుగోడు మండలం, వేల్పనూర్ గ్రామానికి చెందిన చెన్నూర్ చాకలి మద్దిలేటయ్య ఆలయాభివృద్ధికి రూ. లక్ష విరాళం అందజేశారు.స్వామి, అమ్మవార్ల ప్రత్యేక పూజల అనంతరం దాతలకు తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

ప్రశాంత జీవనాన్ని అలవర్చుకోవాలి

● జడ్జి తంగమణి



ఖైదీలతో సమావేశమైన జడ్జి తంగమణి

డోన్ టౌన్: ప్రతిఒక్కరూ ప్రశాంత జీవనాన్ని అలవర్చుకోవాలని, క్షణికావేశాలకు లోనవ్వకూడని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సరీస్ కమిటీ చైర్మన్ తంగమణి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సబ్ జైల్‌ను జడ్జి తనిఖీ చేశారు. ఖైదీల వివరాలను సబ్ జైలు సూపరిడెంట్ రఘునాథరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. జైలులోని పరిస్థితులు, వాతావరణంపై ఖైదీలతో ఆరా తీశారు. అనంతరం ఖైదీలో జడ్జి సమావేశమయ్యారు. భోజనం నాణ్యత, ఆరోగ్య సమస్యలు, డాక్టర్ సేవలు అందుతున్నాయా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఏ నేరాలపై రిమాండ్‌కు వచ్చారు, బైలుకు దరఖాస్తు చేసుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్వతహాగా బైలు కోసం న్యాయవాదిని నీయమించుకోవడానికి ఆర్థిక స్థోమత లేని వారు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం వారికి ఉచితంగా న్యాయ సేవలు అందిస్తుందని తెలిపారు. క్షణికావేశాలతో కుటుంబ సభ్యులకు దూరం అవుతున్నారని, కనీసం విడుదల అయ్యాకా సత్ ప్రవర్తనతో ప్రశాంత జీవనం గడపాలని ఈ సందర్భంగా జడ్జి సూచించారు.

మల్లికార్జున స్వామిని దర్శించుకున్న జడ్జి

బేతంచెర్ల: మండల పరిధిలోని హెచ్ కొట్టాల గ్రామ సమీపాన వెలసిన ముచ్చట్ల భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని శనివారం డోన్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి తంగమణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి కి ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

చట్టాలపై అవగాహన అవసరం

డోన్ : చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని డోన్ సీనియర్ సివిల్ జడ్జి తంగమణి పేర్కొన్నారు. మండలంలోని చిన్నమల్కాపురంలోని దొంతిరెడ్డి సుబ్బారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గ్రామీణ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమానికి జడ్జి హాజరై ప్రసంగించారు. నిజ జీవితంలో ఎదురయ్యే అనేక సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని స్థిరపడగలిగితేనే మానవ జీవితానికి సంపూర్ణ సార్థకత ఉంటుందన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను కాలరాసేందుకు ఎవ్వరు ప్రయత్నించినా చట్టప్రకారం పరిరక్షించుకునేందుకు పోరాడాల్సినవసరం ఉందన్నారు. అనంతరం జడ్జి తంగమణిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద దొంతిరెడ్డి క్రిష్ణారెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ సత్యం, మాజీ ఎంపీటీసీ బద్దల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



రోడ్డు పనులను పరిశీలిస్తున్న చైర్మన్ రాజేష్

డోన్: పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. స్థానిక 22వ వార్డులో సీఎండీఎఫ్ నిధుల కింద రూ.15.60 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం కమిషనర్ వెంకట్రామిరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 32 వార్డులలో రూ.4కోట్ల వ్యయంతో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రాధాన్యత మేరకు సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుకు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్‌హుసేన్, కౌన్సిలర్లు శరత్, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుపసాద్, డీఈ రసూల్, ఏఈ సురేష్‌లు పాల్గొన్నారు.

మహిళకు డెంగీ లక్షణాలు



దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల : స్థానిక శ్రీరాంనగర్‌లో ఓ మహిళకు శనివారం డెంగీ లక్షణాలు బయటపడ్డాయి. కాలనీకి చెందిన సాలమ్మ ఇటీవల కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకుంది. వచ్చినప్పటి నుంచి జ్వరంతో బాధపడుతోంది. మూడు రోజులైనా జ్వరం తగ్గకపోవడంతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి డెంగీ ప్రాథమిక లక్షణాలను గుర్తించారు. ఆమెను మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. విషయం తెలిసిన వెంటనే మాయలూరు పీహెచ్‌సీ డాక్టర్ రాబర్ట్ కెనడి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ విశ్వనాథ్, మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ గోపీనాథ్, పంచాయతీ కార్యదర్శి నాగజ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్ మునిస్వామి, ఏఎన్ఎం మహిమూన్, ఎంఎల్‌హెచ్‌పీ సుధ, వైద్య సిబ్బంది కాలనీని సందర్శించారు. దోమలను నిర్మూలించేందుకు కాలనీలోని ప్రతి ఇంటిలో మందులు పిచికారీ చేయించారు. అదేవిధంగా ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

నాగులకట్ట ఆవరణలో పిచ్చిమొక్కల తొలగింపు



చెత్తచెదారాన్ని తొలగిస్తున్న గీతాయోగాసన సంఘం సభ్యులు

డోన్ : 'మన ఊరు..మన బడి..మన గుడి..మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక డాక్టర్ సుబ్బరామయ్య పార్కులోని నాగులకట్ట ఆవరణలో గీతాయోగాసన సభ్యులు పిచ్చిమొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించారు. ప్రతి నెలలో కనీసం ఓ మంచి కార్యం చేయాలనే సంకల్పాన్ని ప్రతిఒక్కరూ అలవరుచుకోవాలని ఈ సందర్భంగా గీతాయోగాసన గురూజీ రాంపుల్లయ్య సూచించారు. కార్యక్రమంలో గీతాయోగాసన సంఘం గౌరవాధ్యక్షులు సప్తశైల తిమ్మయ్య, కార్యదర్శి మాకంబాలు, సభ్యులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్లలో మోస్తరు వర్షం

కొలిమిగుండ్ల: కొద్ది రోజుల నుంచి వాతావరణంలో మార్పులు చోటు చేసుకొని వేసవి తరహాలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎట్టకేలకు శనివారం సాయంత్రం అల్పపీడన ప్రభావంతో ఆకాశంలో మబ్బులు కమ్ముకున్నాయి. కొలిమిగుండ్లతో పాటు పలు గ్రామాల్లో మోస్తరు వర్షం కురిసింది. ఖరీఫ్ సీజన్‌లో వరుణ దేవుడి కోసం అన్నదాత ఎదురు చూస్తున్నాడు. ఈ వర్షం కురువడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వాసవీ విద్యా చేయూత పథకానికి రూ.50వేల విరాళం



నగదు అందజేస్తున్న దాతలు

డోన్ టౌన్ : ఆవోపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాసవీ విద్యా పథకానికి పట్టణానికి చెందిన డాక్టర్లు శ్రీధర్, దీపిక శనివారం రూ.50వేలు విరాళం అందజేశారు. సంఘం కార్యదర్శి జొన్నలగడ్డ శ్రీనివాసులు, కోశాధికారి సుదర్శన్‌లకు నగదు ఇచ్చారు. పేద ఆర్యవైశ్య విద్యార్థులకు వాసవీ విద్యా పథకం ద్వారా ఆవోపా నాయకులు అందజేస్తున్న సేవలను ఈ సందర్భంగా దాతలు అభినందించారు.

పాడిగేదెల కొనుగోలు సబ్సిడీ పంపిణీ



మహిళలకు చెక్కును అందజేస్తున్న విజయడైరీ మేనేజర్ మధుసూదన్‌బాబు

బనగానపల్లెరూరల్: మండలంలోని బీరవోలు గ్రామంలో విజయడైరీకి పాలుపోసే ఇద్దరు మహిళా పాడి రైతులకు గేదెల కొనుగోలు సబ్సిడీ రూ.33,800 చెక్కులను శనివారం బనగానపల్లె విజయడైరీ యూనిట్ మేనేజర్ మధుసూదన్‌బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు ఇతర జిల్లాల్లో పాడిగేదెల కొనుగోలు చేస్తే విజయడైరీ సంస్థ 20శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

క్రైం కార్నర్

కౌలురైతు ఆత్మహత్య



మృతి చెందిన ఎరికలమ్మగారి నగేష్

అవుకు: మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామానికి చెందిన ఓ కౌలురైతు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎరికలమ్మగారి నగేష్(25) కొంతకాలంగా కౌలుకు తీసుకొని సాగుచేసిన పంటలు దిగుబడులు రాక అప్పుల పాలయ్యాడు. దీంతో అప్పుల బాధను భరించలేక కౌలు భూమిలోనే క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందారని డాక్టర్లు ధ్రువీకరించారు.

విద్యార్థిని మృతి

బేతంచెర్ల: మండల పరిధిలోని సిమెంట్ నగర్‌లో పాణ్యం సిమెంట్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో 5వ తరగతి చదువుతున్న షఫియా బేగం రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతూ కోలుకోలేక శనివారం మృతి చెందింది. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి సూచన మేరకు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు యాకోబ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయం చేశారు.

కోలుకోలేక రైతు మృతి

డోన్ టౌన్ : అప్పుల బాధ తాళ లేక ఆత్మ హత్యకు పాల్పడిన రైతు వడ్డే శివకుమార్ (32)కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మృతి చెందినట్లు రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని కొచ్చెర్వు గ్రామానికి చెందిన శివకుమార్ తనరెండు ఎకరాలలో మూడు బోర్లు వెయ్యడం, మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేయగా కలిసిరాకపోవడంతో రూ. 12లక్షలు అప్పు అయినట్లు తెలిపారు. అప్పుల వత్తిళ్లు పెరగడంతో ఈ నెల 8వ తేదీన పొలంలో పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. కుటుంబ సభ్యులు డోన్‌లో ప్రథమ చికిత్సల అనంతరం కర్నూలు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు ఆయన తెలిపారు. భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు రైతు ఆత్మహత్యగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

బేతంచెర్ల: పట్టణంలోని వడ్డేపేట కాలనీకి చెందిన యువకుడు నరేష్ ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో శనివారం రాత్రి సూపర్ వాస్మోలిన్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం శేషారెడ్డి సీహెచ్‌సీకి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో కర్నూలుకు తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

నాటుసారా విక్రేత అరెస్టు

డోన్ టౌన్ : మండల పరిధిలోని కొత్తబురుజు గ్రామానికి చెందిన నాటుసారా విక్రేత బుజ్జిని అదుపులోకి తీసుకుని 15 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. నాటు సారా విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు శనివారం దాడులు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇల్లూరుకొత్తపేటలో చోరీ

బనగానపల్లెరూరల్: మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామంలోని వైఎస్సార్ జగనన్న కాలనీలో తాను కొత్తగా నిర్మిస్తున్న ఇంటిలోని విద్యుత్ మోటార్, డ్రమ్ములు, ప్లాస్టిక్ బిందెలను గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారని బాధితుడు తిమ్మారాజు శనివారం తెలిపారు. శుక్రవారం ఇంటి నిర్మాణ పనులు ముగిశాక సామగ్రిని ఇంటిలో ఉంచి వెళ్లామని, రాత్రి దుండగులు ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డారని ఆరోపించారు. బనగానపల్లె పోలీసులకు ఫిర్యాదు చేశానని బాధితుడు తెలిపాడు.

ఫొటోలు చరిత్రకు చిహ్నాలు



డాగురే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : ఫొటోలు చరిత్రకు ఆనవాళ్లు, చిహ్నాలుగా మిగిలి పోతాయని పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్, న్యాయవాది నాగభూషణం రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని డోన్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జీవోస్ హోంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫొటో గ్రఫీ ప్రాసెసను కనగొన్న శాస్త్రవేత్త లూయిస్ జాకస్ మండే డాగురే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఫొటో, వీడియో గ్రాఫర్స్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారు ఫొటోలు మానవ జీవితాలకు దర్పణం అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ముక్తార్, ఉపాధ్యక్షుడు జహంగీర్, కోశాధికారి యుగంధర్, కార్యాదర్శి బాబు, సభ్యులు విశ్వం, జ్యోతి శ్రీను, మధుసూదన్, రియాజ్, రాము తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి



చైతన్య స్కూల్ బస్ రికార్డులు పరిశీలిస్తున్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్

బేతంచెర్ల: వాహనచోదకులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని డోన్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ హెచ్చరించారు. శనివారం పట్టణంలో ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శ్రీ చైతన్య పాఠశాల బస్ రికార్డులను ఆయన పరిశీలించారు. కర్ణాటక నుంచి టూరిస్టు బస్సును స్కూలు బస్‌గా మార్చడంతోపాటు రోడ్ పర్మిట్, ట్యాక్స్ తదితర రికార్డులు లేనట్లు గుర్తించారు. దీంతో ఆ వాహనాన్ని సీజ్ చేసి రూ. లక్షా ఐదువేలు జరిమానా విధించినట్లు క్రాంతికుమార్ తెలిపారు.

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

డోన్ టౌన్ : విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్ లక్ష్మీబాయిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పవన్ కోరారు. ఈ మేరకు స్థానిక ఆర్డీఓ కారాయంలో శనివారం సీనియర్ అసిస్టెంట్ మధుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డెన్ మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు రవి,రాజు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.